# పనులు వేగంగా పూర్తి చెయాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 18:-** వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మిర్యాలగూడ ప్రజలకు అసౌకర్యం కలగకుండా, నాణ్యమైన ప్రమాణాలను పాటిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ,వాటర్ సప్లయ్ పనులను వేగం పెంచి పూర్తి చేయాలీ
ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అమృత స్కీం ద్వారా పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పైన అధికారులతో చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలో ప నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త లాంటి సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని తెలిపారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం, నాణ్యత ఉండాలన్నారు.అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.గత పాలకుల నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో ముందుచూపు లేకుండా రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలను మూసేస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మ్యాన్ హోల్స్ ఎక్కడున్నాయో తెలియక కాస్తంత చిన్న వర్షానికే డ్రైనేజీలు పూడుకుపోయి మురుగు నీరు అంత రోడ్లపై పారుతుంది అన్నారు.
ఈ విషయాన్ని నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## 12 సంవత్సరాల తర్వాత అజారియా తండా పాఠశాల పునఃప్రారంభం








**మహబూబాబాద్ టౌన్ జూన్ 18, నవభూమి ప్రతినిధి:** జిల్లా విద్యా వ్యవస్థలో మరో కీలక మలుపు%ో% గత 12 సంవత్సరాలుగా మూతబడి ఉన్న మహబూబాబాద్ మండలంలోని అజారియా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)ను బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పునఃప్రారంభించారు. ఈ పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి (డీఈఓ) ఏ. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శుభారంభం చేశారు. ఈ పాఠశాల తిరిగి ప్రారంభం కావడంలో టీ పీ టి ఎఫ్ సీనియర్ కార్యకర్తలు భూక్య రమేష్, మైస శ్రీనివాసులు కీలక పాత్ర పోషించారు. మహబూబాబాద్ మండల, జిల్లా టీచర్స్ ఫెడరేషన్ నాయకుల సహకారంతో, ప్రజల్లో చైతన్యం కలిగించి, విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ ఈ పాఠశాల పునఃప్రారంభానికి నాంది పలికారు. ఈ సందర్భంగా డీఈఓ ఏ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు చైతన్యవంతమైన ప్రజా మద్దతుతో ముందుకు రావడం సంతోషకరమైన విషయం. ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి ఇది ఒక మోడల్‌గా నిలవాలని పేర్కొన్నారు. అలాగే, ఇలాంటి శిక్షణాత్మక కార్యక్రమాలు పల్లెల్లో విద్యా వెలుగులు వెలిగించడానికి దోహదపడతాయని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మరిన్ని మూతబడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నుండి పలువురు టీచర్స్ ఫెడరేషన్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్. కవిత, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, జిల్లా కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. రామలింగారెడ్డి తదితరులు హాజరై, విద్యా తేజాన్ని మళ్లీ వెలిగించేందుకు తీసుకున్న యత్నాన్ని అభినందించారు. ఈ పాఠశాల పునఃప్రారంభం గ్రామ ప్రజలకు మాత్రమే కాదు, జిల్లాలో విద్యా ఉద్యమాల నూతన చరిత్రకు సంకేతంగా నిలిచింది.

## అమ్మ మాట- అంగన్ వాడి బాట రాంనాథ్ గుడుపల్లిలో విజయవంతంగా సామూహిక అక్షరాభ్యాసం



మోమిన్ పేట్ (నవ భూమి ప్రతినిధి )రాంనాథ్ గుడుపల్లి అంగన్ వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్ మదన్ మరియు పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనిత మాట్లాడుతూ అంగన్ వాడి స్కూల్లో రెండున్నర నుండి మూడు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీస్కూల్ నర్సరీలో చేర్చుకోవడం జరుగుతుంది అన్నారు. వారికి ఆట పాట కథల ద్వారా విద్యా బోధన పద్ధతుల వలన పిల్లలో శారీరక మానసిక మేధో వికాసం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు. ఎల్ కేజీ యూకేజీ పిల్లలకు పుస్తకాలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం పిల్లలకు మంచి పోషకారాన్ని అందిస్తుందని మూడు సంవత్సరాల పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె తెలిపారు . అంగన్వాడి కేంద్రంలో అందరికీ తానే అమ్మ అయి మంచి పౌష్టికాహారం అందిస్తూ మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ ప్రైమరీ స్కూల్ కు పంపుతుందని పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ అనితను అభినందించారు.

## మిర్యాలగూడ పట్టణం రెవెన్యూ సదస్సులో 270 ఫిర్యాదులు



మిర్యాలగూడ నవభూమి, జూన్ 17:- మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల రైతుల కోసం స్థానిక రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో సుమారు 270 ఫిర్యాదులను అధికారులు, సిబ్బంది స్వీకరించారు. పట్టా మార్పిడి, నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని, సాదా బైనామాలను క్రమబద్ధీకరించాలని, ఆర్ఓఆర్, ధరణిలో జరిగిన తప్పులను సరి చేయాలని రైతులు భారీగా వచ్చి దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, సహాయక గణాంక అధికారి రవీందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎండీ.మతీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ టి. రామక్రిష్ణ, జూనియర్ అసిస్టెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నేత భూమి కబ్జా చేయడం,పోలీసులు వేధించడంతోనే

# బీఆర్ఎస్ నేత కుంటయ్య ఆత్మహత్య

- కాంగ్రెస్ హయాంలోసెటిల్ మెంట్ లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయి- కేటీఆర్
- కుంటయ్య చావుకు కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం-న్యాయపోరాటం చేస్తాం
- కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు,పెళ్లిల్లు చేయడంతో పాటు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
- కుంటయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన కేటీఆర్



**సిరిసిల్ల జూన్ 18 : నవభూమి బ్యూరో**

కాంగ్రెస్ హయాంలో సెటిల్ మెంట్ లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని విమర్శించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్బా చేశాడని ఫిర్యాదుచేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్బా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ సిరిసిల్లలో పరామర్శించారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేప్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు.
మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్బా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఈరోజు కుంటయ్య కి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపుచేయాలన్నారు.ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు.

## తెలంగాణ స్పెషల్ పోలీస్ చేపట్టిన కార్యక్రమంలో సర్దాపూర్ పాఠశాల విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి, డిస్టిలర్ పంపిణీ



**సిరిసిల్ల జూన్ 18 : నవభూమి బ్యూరో:**అనంతరం బేటాలియన్ పోలీసు సిబ్బంది పిల్లలకు నోట్ పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్, ఇతర స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు, అదే విధంగా బెట్టాలియన్ పోలీస్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఈ గ్రామాభివృద్ధికి కూడా తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మొదటి విడతలో భాగంగాసర్ధాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా ఎంచుకొని, పాఠశాలకు పెయింటింగ్ వేయడం, మెరుగైన విద్యకు తోడ్పడటం, మంచి తాగునీటిని అందించడం వంటి పనులకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. పోలీస్ క్రికెట్ టీమ్ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి, వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మంచి తాగునీరు అందించడానికి కృషి చేస్తుందని కమాండెంట్ అన్నారు. ఈ గ్రామానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సాయం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.
లికార్యక్రమంలో పాల్గొన్నవారు
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జే. రాందాస్, పాఠశాల ఎంఈఓ దూస రఘుపతి, ఏ ఏ పీసీ చైర్మన్ లక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ బి. స్వాతి, పోలీస్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, 17వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నడివాడ ఎంపీపీఎస్ పాఠశాలలో

## విద్యార్థులకు ఏకరూప టీషర్ట్లు, టై-బెల్ట్‌ల పంపిణీ




**మహబూబాబాద్ టౌన్ జూన్ 18, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ మండలంలోని నడివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప టీషర్ట్లు, టై%-%బెల్ట్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోల ధనుంజయ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల పట్ల స్ఫూర్తి ఫౌండేషన్ చూపుతున్న ఔదార్యం ప్రశంసనీయమని అన్నారు. ప్రభుత్వ రంగ విద్యను అభివృద్ధి పరచాలనే సంకల్పంతో వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని తెలిపారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కంటే ఏమాత్రం తక్కువ కాదన్న భావన పెంపొందించేందుకు ప్రతి బుధవారం, శనివారం రోజుల్లో ధరించేందుకు ప్రత్యేక టీషర్ట్లు, టై%-%బెల్ట్‌లు అందించామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో చదివే వాతావరణం ఏర్పడాలన్నదే తమ ఆశయమని వివరించారు. కార్యక్రమంలో కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. ఉప్పలయ్య, ఉపాధ్యాయులు బి. రమేష్, పంచాయతీ కార్యదర్శి మామిళ్ల ఉమారాణి, అంగన్‌వాడీ టీచర్ ఎస్. స్వరూప పాల్గొన్నారు. అలాగే తల్లిదండ్రులు గుట్టయ్య, విజయ్, సంపత్, రమేష్, స్రవంతి, అస్మతార, రేణుక, అనూష, కవిత, హసీనా, షమీన, నిఖిల్, ప్రేమ్‌కుమార్, వెంకన్నలతో పాటు గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొత్త డ్రెస్ కోడ్ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమానత్వం, ఐక్యతకు ప్రతీకగా ఇది నిలిచేలా

## మిర్యాలగూడలో తొలి మహిళ బస్సు డ్రైవర్ సరిత





మిర్యాలగూడ నవభూమి, జూన్ 17:- తొలి మహిళ బస్సు డ్రైవర్ సరిత మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ కు హైదరాబాద్ నుండి బస్సు నడుపుకుంటూ రావడం పలువురు ఆసక్తిగా ఆమె డ్రైవింగ్ ను పరిశీలించారు. నల్లగొండ జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంకు చెందిన ఆమె జెబిఎం ప్రైవేటు సంస్థలో ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్ గా చేరి హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు తిరిగి హైదరాబాద్ కు ప్రయాణికులను తీసుకు వెళ్తున్న క్రమంలో ప్రయాణికులు ఆమె డ్రైవింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. బస్సు డ్రైవర్ కాక ముందు డిల్లీలో ఆటో, బస్సు డ్రైవర్ గా పని చేసి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి ఉద్యోగం వీడి హైదరాబాద్ కు వచ్చి ప్రైవేటు జెబిఎం రవాణా సంస్థలో డ్రైవర్ కం కండక్టర్ టిక్కెట్ ఇష్యూ మిషన్ విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రికల్ బస్సు నడుపుతున్నారు. ఆర్టీసీలో డ్రైవర్ ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆమె రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినీ కోరగా ఆర్టీసి ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడగానే నియామకానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని విలేఖరులకు ఆమె తెలిపారు.

## మిర్యాలగూడ మండల పట్టణ పాఠశాలలకు వంద శాతం పుస్తకాల పంపిణీ :ఎంఇఓ బాలునాయక్



మిర్యాలగూడ నవభూమి జూన్ 18:- మిర్యాలగూడ మండలంలో 100 శాతం పాఠ్య పుస్తకాల పంపిణీ చేశామనీ మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ అన్నారు. బుధవారం పుస్తకాల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ప్రతి టెక్స్ట్ బుక్ పై బార్ కోడ్ ఉందని ప్రతి పుస్తకము పంపిణీ వివరాలు ఆన్లైన్లో చూపించడం జరుగుతుందనీ ఒక పుస్తకం కూడా దుర్వినియోగం చేయకూడదనీ సంబంధిత ప్రధానోపాధ్యాయులు బాధ్యులు ఎంఇఓ బాలునాయక్ అన్నారు.ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు హిందీ టెస్ట్ బుక్స్ గతంలో రాలేదు నిన్న వచ్చినవి బుధవారం పంపిణీ చేశామన్నారు. మండల మొత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో52,000 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. యూనిఫామ్ 90 శాతం పూర్తయినదనీ గురువారం సాయంత్రం కల్లా మిగతా పాఠశాలలకు పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందనీ తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలి:అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 18డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పురపాలక కేంద్రంలోని బసవ లింగేశ్వర కాలనీ సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మండలంలోని జిబ్లాక్ పల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న మరమ్మత్తులని వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను కోరారు .కాగా కరెంటు కనెక్షన్ తో పాటు నీటి సౌకర్యం , మైనర్ రిపేర్లు త్వరగా తగ్గా పూర్తి చేయాలని ఆయన అన్నారు. వీరితోపాటు తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళ నూతన పట్టణ కమిటీ ఎన్నిక



భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 18తెలంగాణ ప్రాంత మహిళా పద్మశాలీల సమస్యల కోసం కృషి చేస్తానని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గుంటుక రూప అన్నారు.
పురపాలక కేంద్రంలో బుధవారం పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం సమక్షంలో పద్మశాలి మహాజన సంఘంలో మహిళా విభాగం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించగా ఈ సందర్భంగా . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై. ఈ సందర్భంగా నూతన పట్టణ కమిటీ అధ్యక్షురాలుగా శ్రీమతి భోగా భానుమతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మెరుగు శశికళతో పాటు కర్నాటి అంజమ్మ ను ఆమెకు నియామక పత్రాన్ని అందించారు. కాగా పట్టణ కమిటీ ఉపాధ్యక్షురాలుగా గుర్రం హేమలత ప్రధాన కార్యదర్శిగా భారత కల్పన, కార్యవర్గ సభ్యులుగా అప్పం చెందిన గుండు రాజేశ్వరి , ఆ నీలమ్మ వేముల భ్రమరాంబ, గోలి యాదమ్మ,లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాముల, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , మహాజన సంఘంఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, సంఘ సభ్యులు కడివేరు చంద్రమౌళి, గంజి అంజయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మద్దూరి శశికళ, ఉపాధ్యక్షులు ఆడెపు శాంతి, కొండ స్వరూప చిన కోట్ల స్వప్నరాజ్, , కోశాధికారినోముల రేఖ, పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో ఏడు కోట్ల రైతు భరోసా నిధుల జమ

### కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ



కాటారం,జూన్ 18 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో బుధవారం వరకు 8566 రైతుల అకౌంట్ లలో 6,92,73,053/- రూపాయలు రైతు భరోసా పథకం కింద జమ అయినట్లు కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలియ జేసారు.మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు వర్షాకాల పెట్టుబడి కింద రైతు భరోసా నిధులు ప్రభుత్వం జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాలో పడడం వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతులు సంబరాలు చేసుకున్నారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు.కొత్తగా 2025 సంవత్సరంలో పట్టాలు పొందిన రైతులు తేది. 20/06/2025 వరకు మీ ప్రాంత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
గురువారం
19.జూన్.2025

# రైతుల సంక్షేమమే లక్ష్యం: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, జూన్ 18 : నవ భూమి బ్యూరో**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, రాయితీతో అందజేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీ చేసే కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అనంతపురం జిల్లా రైతులపై ఉన్న అభిమానంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, దాదాపు 3 వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో రైతులకు సంబంధించిన పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్, సౌకర్యాలను అందించలేదన్నారు. రైతులు సంతోషంగా ఉండాలనే ఆలోచనతో, వారి సంక్షేమమే లక్ష్యంగా రాయితీతో 1,070 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పనిముట్లను అందిస్తున్నామన్నారు. తొలకరి జల్లులు పడగానే రైతన్నల బ్యాంక్ అకౌంట్లలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద 20 వేల రూపాయలను వేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, దానిని ఈ నెలాఖరులోగా అమలు



## వైసీపీ అధినేత జగన్ ను కలిసిన దెందులూరు జడ్పిటిసి లీలా నవకాంతంకుటుంబం



**దెందులూరు జూన్ 18 నవభూమి :**టిడిపి కూటమి చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరంతరం ప్రజల పక్షాన ప్రతిపక్షంగా పోరాటం చేస్తూ ప్రజలతోనే ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిట్టా గాంధీ కొడలుదెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం గంగరాజు దంపతులు కుటుంబ సమేతంగా మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దెందులూరు నియోజకవర్గం లో పార్టీస్థితిగతులను వివరించారు. ధైర్యంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు నిట్టా గంగరాజు, పలువురు నాయకులు ఉన్నారు.

## కొల్లేరుపై ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వినతిపత్రం అందించిన జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులు



**దెందులూరు జూన్ 18 నవభూమి:** ఏలూరు జిల్లాకు విచ్చేసిన కేంద్ర సాధికారత కమిటీ వారిని జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల తరపున జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఘంట పద్మశ్రీ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి, కొల్లేరు సరస్సు పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలను వెలికితీస్తూ, వారి తరపున రూపొందించిన వినతిపత్రాన్ని కేంద్ర సాధికారత కమిటీకి ఆమె అందజేశారు. కొల్లేరు పరిసర ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలు, జీవనోపాధి అవకాశాలపై ఆమె ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారం కోసం విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రజల అభివృద్ధి సంక్షేమానికి వారి సమస్యలను గౌరవ కోర్టు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొల్లేరు ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని మిగతా పత్రం అందజేశారు

## మలక చర్లలో రీ సర్వేపై గ్రామసభ




**దెందులూరు జూన్ 18 నవభూమి :**నూతన టిడిపి కోటప్ప ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు రీ సర్వే నిర్వహిస్తుందని అభ్యంతరాలు ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అన్నారు
శ్రీయుత తహశీల్దార్, దెందులూరు వారి అధ్యక్షతన రి-సర్వే పూర్తైన మలకచర్ల గ్రామములో గ్రామ రైతులకు రి-సర్వే %డాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్) ను ప్రచురణ చేసి, %ూా% నెంబరు వారిగా, రైతుల వారిగా, విస్తీర్ణము వారిగా గ్రామ రైతులకు చదివి వినిపించి, ఏవైనా అభ్యంతరములు ఉన్న యేడల తెలియజేయవలసినదిగా కోరియున్నారు. సదరు సమావేశములో రి-సర్వే డిప్యూటీ తహశీల్దార్ వారు, గ్రామ రెవెన్యూ అధికారి వారు మరియు గ్రామ ప్రజలు పాల్గొనియున్నారు.

## వ్యాను ఢీకొని మోటార్ సైకిల్ లిస్టు మృతి




**దెందులూరు జూన్ 18 నవ భూమి :**వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో మోటార్సైకిలిస్టు మృతి చెందాడు. ఈ సంఘటన సంబంధించి పెదవేగి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చెక్కపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకొళ్లు నాగేశు(40). మోటర్ సైకిల్ వేసుకుని పనిమీద ఏలూరు వెళ్తుండగా ఏలూరు నుంచి వస్తున్న వ్యాన్ జానంపేట గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో మోటారసైకిల్ నడుపుతున్న శ్రీకాకొళ్లు నాగేశు అక్కడికక్కడే పడి మృతి చెందాడు. దీంతో వ్యాన్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు

# కాల్వ కట్టలను పరిశీలించిన సిపిఎం బృందం

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి







*అయ్యా ....మంత్రి ఉతలిమాజీ ఎమ్మెల్యే రంగారెడ్డిమ్ గారు... సాగర్ ఎడమ కాల్వ దుస్థితి చూడండి*

మిర్యాలగూడ నవభూమి జూన్ 18:- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు నాగార్జునసాగర్ ఎడమ కాలువల దుస్థితి ఒక్క సారి అధికారులతో కలిసి పరిశీలించండనీ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం కాల్వ 41 మైలు దొండవారిగూడెం కాలువ దుస్థిని సిపిఎం బృందం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కట్టలకు లైనింగ్ లేక కోతలకు గురవుతున్నాయి, అనేక చోట్ల బొంగలు పడి గండి పడే ప్రమాదంగా ఉన్నాయన్నారు. ఈ వానాకాలం సీజన్ లో నీటిని విడుదల చేస్తే కాల్వ కట్టలు తెగి పంట పొలాలతో పాటు అనేక గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆయకట్టు ప్రాంతానికి చెందిన వారిగా శాఖ మంత్రిగా ఉన్న మీరు నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ఒకసారి కాల్వ కట్టలను పరిశీలించాలని కోరారు. మరమ్మతులకు నోచుకోక బలహీనంగా ఉన్న కాల్వ కట్టలు మీకు కనబడతాయన్నారు. ఎడమ కాల్వ సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు 139 కిలోమీటర్ల విస్తరించి ఉందని తెలిపారు. 1986లో ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ ఏర్పాటు చేశారని అక్కడక్కడ సీసీ లైనింగ్ చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రతి 10 నుంచి 15 కిలోమీటర్ల లోపు అనేక చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా ఉండి కోతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కట్టలు పూర్తిగా తెగిపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రస్తుత వానకాలం సీజన్ రాబోతుందని ఆగస్టులో సాగునీరు విడుదల చేస్తే ఆ వరదలకు కాలువ కట్టలు పూర్తిగా తెగే అవకాశం ఉందని చెప్పారు. దీనివలన పంట పొలాలతో పాటు అనేక గ్రామాలు నీటిలో మునుగుతాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద కిష్టాపురం, వజిరాబాద్, ముదిమాణిక్యం, ములకల కాలువ, జాన్ పాడ్ మేజర్లు ఉన్నాయని ఎన్నో ఏళ్లుగా మరుమత్తులకు నోచుకోవడం లేదన్నారు.
ఇటీవల సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో మిర్యాలగూడలో సమావేశం జరిపిన ఉత్తంకుమార్ రెడ్డి కాల్వకట్టల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇటీవల మిర్యాలగూడలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కాలువలో మరమత్తులకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని కానీ ఇప్పటివరకు నిధులు మంజూరు, మరమ్మతులు చేయకపోవడంతో కాలువ కట్టలు దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. సాగునీరు విడుదల చేసేందుకు మరో నెల 15 రోజులు గడువు ఉందని ఆలోపు కాలువ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరీ శశిధర్రెడ్డి, జిల్లా నాయకులు డా మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు బొగ్గరపు కృష్ణయ్య, రేమిడాల బిక్షం, వలమల్ల ఎల్లయ్య ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వడ్డే కుటుంబానికి సాయం

### రాష్ట్ర విద్యుత్ శాఖ తరపున 5 లక్షల చెక్కును అందజేసిన, రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి జి. సాయిబాబు





వీపనగండ్ల జూన్ 19 నవభూమి: వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామంలో గత కొంతకాలం కిందట విద్యుత్ షాక్ తో మృతి చెందిన వడ్డే రవికుమార్ కుటుంబానికి రాష్ట్ర1104 విద్యుత్ శాఖ రాష్ట్ర కార్యదర్శి జి. సాయిబాబు, విద్యుత్తు రిటైర్మెంట్ ఉద్యోగి కోటయ్య, మాజీ ఎంపీపీ కమలేశ్వరరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రాష్ట్ర విద్యుత్ శాఖ తరపున 5, లక్షల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, గత కొంతకాలం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన వడ్డే తిరుపతయ్య, కుమారుడు వడ్డే రవికుమార్ సికింద్రాబాద్ నేరేడుమెట్ లో హాస్టల్ లో కూలిపానికి వెళ్లి విద్యుత్ షాక్ తో మృతిచెందిన వడ్డే రవికుమార్ కు విద్యుత్ శాఖ తరపున ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి వారి భార్య మమత ఇద్దరు పిల్లలకు చెక్కున అందించారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ,,, మృతి చెందిన వడ్డే రవి కుమార్ కుటుంబానికి రాష్ట్ర 1104 విద్యుత్ శాఖ తరపున ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించిన రాష్ట్ర కార్యదర్శి జి సాయి బాబు, ఈ కోటయ్యకు కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాష్ట్ర 1104 విద్యుత్తు శాఖ కార్యదర్శి జి సాయిబాబును ఎంపీపీ కమలేశ్వరరావు, విద్యుత్ శాఖ రిటైర్మెంట్ ఉద్యోగి కోటయ్య గ్రామ నాయకులు అందరు కలిసి షాలువతో ఘనంగా సన్మానించారు. మృతి చెందిన వడ్డే రవి కుమార్ కుటుంబం తండ్రి వడ్డే తిరుపతయ్య, భార్య మమత, మాట్లాడుతూ,, మా కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉన్న గ్రామ నాయకులకు పెద్దలకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి, వేణుమాధవ్ రెడ్డి, జిల్లా విద్యుత్ అధికారులు పాండు, స్వామి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీలో దేశం పైన ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలి

### సిపిఎం మండల కార్యదర్శి డి బాల్రెడ్డి



వీపనగండ్ల జూన్ 19 నవభూమి: పాలస్తిన పై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,,1948కి ముందు ప్రపంచపటంలో అసలు ఇజ్రాయిల్ అనే దేశం లేదని, తలదాచుకోవడానికి స్థలం అంటూ ప్రవేశించి క్రమంగా ఆదేశాన్ని ఆక్రమించి దాడులకు పూనుకోవడం దారుణమన్నారు. చిన్న కారణాలు చూపి యుద్ధం మొదలుపెట్టి అక్కడి మహిళలు, పిల్లలు,వృద్ధులు అనే తేడా లేకుండా విచక్షణ మరచి, పాఠశాలలు, ఆసుపత్రులు, ఆలయాలన్నింటిపైనా యుద్ధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ నియమాలను ఉల్లంఘించి అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను మానవతా వాదులందరూ ఖండించాలని కోరారు.ఐక్యరాజ సమితి యుద్ధ విషయంలో జోక్యం కల్పించుకుని కఠిన చర్యలు తీసుకొని గతంలో అంగీకరించిన విధంగా సమస్యను పరిష్కరించాలని కోరారు.అమెరికా తన వాణిజ్య అవసరాలకు యుద్ధం కొనసాగాలని కోరుకూంటుందని,ఇజ్రాయిల్‌కు ఆయుధ సామగ్రి అమ్మి సొమ్ము చేసుకుంటుందని పేర్కొన్నారు.దాడులు ఆపి ప్రపంచశాంతి కాపాడాలని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆది సిపిఎం మండలం నాయకులు మాజీ ఉప సర్పంచ్ సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి,ఆశన్న,ఈశ్వర్,నిరంజన్, శేఖర్ రెడ్డి,వెంకటేశ్వర్ల గౌడ్,నవీన్, రామకృష్ణ,నరసింహ, రాముడు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ రిజల్ట్ ప్రకటించే నాటికి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం ప్రకటించాలి

### ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నందుకు రిలే నిరాహార దీక్షల విరమణ: ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ



**చింతూరు నవభూమి :** షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం సాధనలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కమిటీ బాధ్యులు ప్రభుత్వంతో మే 21, 22వ తారీకులలో మొదటి దశ సీఎంఓ కార్యాలయంతో జరిగిన చర్చల కొనసాగింపులో రెండవసారి మంగళవారం ది. జూన్ 17 న షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం పూర్తి డ్రాఫ్ట్ ని అమరావతిలో సిఎంఓ కార్యాలయంలో అందిచడం జరిగింది. షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం విషయంలో ప్రభుత్వం సానుకూల స్పందిస్తున్నందున తాత్కాలికంగా రిలే నిరాహార దీక్షలు విరామిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ప్రకటించింది. జల్లి నరేష్ ఆధ్వర్యంలో చింతూరులో జరుగుతున్న రిలే దీక్షలకు కూటమి ప్రభుత్వం తరుపున బీజేపీ ఎ ఎస్ ఆర్ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య దీక్ష శిబిరానికి విచ్చేసి కార్యకర్తలకు నిమ్మరసం తాగించి దీక్షలను విరమింపజేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో బీజేపీ భాగస్వామిగా ఉన్నందున ఈ డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెరవేరేలా కృషిచేసే బాధ్యత ఆదివాసి బిడ్డగా నాపై ఉందని త్వరలోనే లోకేష్ ని కలిసి ఈ విషయంలో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం కూటమి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతుంది

### ఇప్పటికే తల్లికి వందనం తో పాటు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నాం



దెందులూరు జూన్ 18 నవ భూమి :తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని ఇప్పటికే చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం పథకం కింద అందరికీ అందిస్తున్నామని గొల్లగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలకూరి సుబ్బారావు అలియాస్ సుబ్రహ్మణ్యం, చిలుకూరి ప్రసాద్, గొరిముచ్చి సతీష్ అన్నారు. బుధవారం ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం బీసీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి గోపాలపురం శాసనసభ్యులు వెంకటరాజు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ కూటమి విజయవంతం అన్ని ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందటమే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు.

## జిల్లాలో రూ.393 లక్షల రాయితీతో రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసిన కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం జూన్ 18బీ( నవ భూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ కింద రూ 393 లక్షల రాయితీ తో521. వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు బుధ వారం స్థానిక కలెక్టరేట్ నందు రైతులకు2024- 25 వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు ను రోటోవేటర్లు 19, పవర్ టెల్లర్లు 370, ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు 54, బ్యాటరీ స్ప్రేయర్లు 50 పవర్ స్ప్రేర్లు 26 పవర్ రీడర్లు ఒకటి బ్రాస్ కట్టర్ ఒకటి పెరసి 521 పరిక రాలను రూ 393 లక్షల రాయితీతోజిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం పంపిణీ చేసిన పరికరాల పనితీ రును హార్వెస్టర్స్ ద్వారా వరి కోత నిర్వ హణకు మాన్యు వల్గా వరి కోత నిర్వహణకు అయ్యే వ్యత్యాసా లను వరిగడ్డి సేకరణ అంశా లపై నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. యాం త్రికరణ ద్వారా ఖర్చు రూ.6 వేలు మాత్రమే అవుతుందని మాన్యు వల్గా అయితే 16,000 వరకు ఖర్చు అవుతుం దని జిల్లా కలెక్టర్ వారికి వారు వివరించారు. ప%శీ% టకా లువలో చెత్తాచెదారాలు వేయకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువలో వేయకుండా చర్యలు తీసుకోవాలని రైతులు జిల్లా కలెక్టర్ వారిని కోరగా చెత్తాచె దారాలు విచ్చలవిడిగా వేయకుండా గ్రామపం చాయతీలు వారీగా చర్యలు గైకొనాలని చిన్న స న్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై పనిముట్లు సరఫరా చేయడం జరిగిందన్నారు కర్షక పోర్టల్ ద్వారా లబ్ధిదారుల సాంకేతిక ప్రభుత్వ డేటా ను వినియోగించి పారద ర్శకంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు. సిబ్బంది రైతులు పాల్గొ న్నారు.

## నూతన తహసిల్దార్‌ను సన్మానించిన జనసేన నాయకులు



**ఆత్మకూరు నవభూమి జూన్ 17:** ఏఎస్ పేట మండల నూతన తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన కే. అనిల్ కుమార్ ని ఏ.ఎస్.పేట మండలంలోని జనసేన నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన మండల కన్వీనర్ ఎస్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలను తహసీల్దార్ అనిల్ కుమార్ కు వివరించారు. పలు సమస్యలపై చర్చించారు. ఏఎస్ పేట మండలంలో పలు గ్రామాలలో అనేక భూ సమస్యలు ఉన్నాయని రైతులు నష్టపోకుండా సకాలంలో వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా,మండల జనసేన నాయకులు , కావలి ఎడవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పు గండ్ల శ్రీనివాసులు నాయుడు, ప్రవీణ్,ఖాజా నవాజ్ ,మొహమ్మద్ సిరాజ్,మొహమ్మద్ వలి జాన్,, తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్‌లో 88 మందే!

**హైదరాబాద్-నవభూమి:** వరుస ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లతో తెలంగాణ రాష్ట్ర కమిటీలో మావోయిస్టుల సంఖ్య తగ్గిపోయింది. ప్రస్తుతం అండర్‌గ్రౌండ్‌లో ఉన్నవారు 88 మందేనని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. వారిలోనూ చాలా వరకు ఆంధ్రా ఒడిషా సరిహద్దు (ఏవోబీ), ఛత్తీసగఢ్ సరిహద్దుల్లో ఉండి కార్యకలాపాలు సాగిస్తున్నారనని, రాష్ట్రంలో వారి కదలికలు చాలావరకు తగ్గిపోయాయని పేర్కొంటున్నాయి.

